క్లుప్తంగా

ఎస్సైగా ఉద్యోగోన్నతి



దుగ్గొండి : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అనిశెట్టి విజయ్‌కుమార్ ఎస్సైగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శిక్షణలో భాగంగా ఆయన ఆదివారం రిలీవ్ అయ్యారు. 1985లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి 2014లో హెడ్‌కానిస్టేబుల్‌గా, 2017లో ఏఎస్సైగా విజయ్‌కుమార్ ఉద్యోగోన్నతి పొందారు. సుమారు రెండున్నర ఏళ్లుగా స్థానిక ఎఎస్సైగా పని చేస్తున్నారు. విజయ్‌కుమార్‌ను ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

దీపం కుందుల బహూకరణ



నర్సంపేట : పట్టణంలోని మార్కండేయ కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ బాధ్యులకు స్థానిక సంగీత పిల్లల ఆస్పత్రి వైద్యుడు ఎడ్ల రమేశ్ ఆదివారం దీపపు కుందులను బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ మాట్లాడారు. కాలనీ అభివృద్ధికి ఎళ్లవేళలా తన సహకారం ఉంటుందని చెప్పారు. కాలనీ కార్యాలయ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పెండెం శివానంద్, జడల శ్రీనివాస్, బాల్నె సుభాష్, కూరపాటి మాణిక్యరావు, జడల రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని కొత్తూరులో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకారపు సాయిలు సతీమణి ఉపేంద్ర మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తదితరులు పరామర్శించారు. ఉపేంద్ర అంత్యక్రియల్లో పాల్గొని ఓదార్చారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో కందుకూరి పూలమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, చిప్ప శ్రీను, ఆకారపు ఎల్లయ్య, రత్నాకర్‌రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఆర్టీసీ మెకానిక్ మల్యాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం పరిస్థితి విషమించి మృతి చెందగా ఆయన మృతదేహానికి తొర్రూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కార్మికులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల కోసం రూ.20 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో తొర్రూరు డిపో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఏఎంఎఫ్ సమద్, ఎల్‌హెచ్ గోపాల్‌రెడ్డి, మెకానిక్‌లు రత్నాకర్, చారి, భరత్, కుమార్, శ్రీను, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

'ఏజెన్సీ చట్టం పేరుతో బెదిరింపులు'

గూడూరు: ఏజెన్సీ చట్టం పేరుతో ఇద్దరు వ్యక్తులు బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని టెబల్ అండ్ నాన్ ట్రైబల్ కన్వీనర్ కత్తి స్వామితోపాటు గ్రామస్తులు ఆదివారం ఫిర్యాదు చేసినట్లు సీఐ కె.బాబూరావు, ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని ఏపూరుకు చెందిన బానోతు చందూ, చెంద్రుగూడెంకు చెందిన బానోతు లాలు అనే ఇద్దరు వ్యక్తులు ఏజెన్సీ చట్టం పేరుతో మండల కేంద్రంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటున్న గిరిజనేతరులు, కొంతమంది గిరిజనులపై కొంతకాలంగా బెదిరిపంపులకు పాల్పడుతూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. పూర్వం నుంచి ఏజెన్సీ మండల కేంద్రంలో నివసిస్తున్న తమకు వారి నుంచి రక్షణ కల్పించాలని, వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరినట్లు పోలీసులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడతామన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు. శాయంపేట మండలంలోని పత్తిపాకకు చెందిన సోహేల్ తన అత్తను తీసుకొని బైక్‌పై ఈనెల 17న పెద్దాపూర్ వెళ్తుండగా తిరుమలగిరి సమీపంలో బైక్‌ను వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ అరికెల్ల రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రె చోరీ ఘటనలో..

దామెర : మండల కేంద్రంలో గొర్రె చోరీ చోటు చేసుకోగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు. గ్రామానికి చెందిన వంగ సంపత్ తన గొర్లను మేపుతుండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి ఒక గొర్రెను ఆటోలో వేసుకొని అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయారు. ఈ విషయమై సంపత్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

ఊరికి ఉపకారం.. వీడీఎస్ ఆదర్శం

- విరాళాలతో అభివృద్ధి పనులు
- యువత కోసం లైబ్రరీ ఏర్పాటు



జీపీకి స్వర్గారోహణ వాహనాన్ని అందజేస్తున్న వీడీఎస్ బాధ్యులు (ఫైల్)

ఖానాపురం : పుట్టిన ఊరంటే ప్రతిఒక్కరికీ మమకారం సహజం.. ఊరికి ఉపకారం చేయడం అందరికీ సాధ్యం కాని విషయం.. కానీ స్వగ్రామానికి ఏదైనా చేయాలనే తపన ఆ పల్లె యువతకు ఆలోచన కల్పించింది. గ్రామంలోని యువత విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీగా ఏర్పడి అభివృద్ధిలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మండలంలోని ధర్మరావుపేటలో 2019లో గ్రామానికి చెందిన యువత, ప్రజలు కలిసి విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఏర్పాటు చేశారు. తద్వారా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సంకల్పించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా 33 మందితో కమిటీ ఏర్పాటైంది. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్నా కమిటీలో నిర్ణయించి మెజార్టీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుంటారు. అనంతరం 512 మంది మేధావులతో ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూప్‌లో చర్చించిన విషయాలను పోస్ట్ చేసి అందరూ ఆమోదించాక గ్రామస్తుల నుంచి విరాళాల సేకరిస్తారు. తదనంతరం గ్రామంలో నిర్ణయించిన అభివృద్ధి పనులు చేపడతారు. అభివృద్ధి పనులు పూర్తి చేసిన అనంతరం ఖర్చు వివరాలను కమిటీ సభ్యులతోపాటు మేధావి వర్గంతో కూడిన గ్రూప్, గ్రామ కమిటీ గ్రూప్‌ల్లో పెట్ట ప్రజలకు తెలియజేస్తున్నారు. వీడీఎస్ ఏర్పాటయినప్పటి నుంచి పలు అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాత్ర పోషిస్తున్నారు.

రూ.28 లక్షలతో అభివృద్ధి

వీడీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు రూ.28 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో రూ.6 లక్షలతో మౌలిక వసతులు, పెయింటింగ్, నీటి సంపులు, గ్రౌండ్ లెవలింగ్, రన్నింగ్ ట్రాక్, ఫెన్సింగ్, వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతోపాటు స్కావెంజర్ జీతం అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షూ, బెల్ట్, నోట్‌బుక్కులు, డిక్షనరీలను అందించారు. మరో రూ.5 లక్షలతో లైబ్రరీ ఏర్పాటు చేసి రాక్ కొనుగోలు చేశారు. గదికి అద్దె చెల్లిస్తూ న్యూస్ పేపర్లు, పుస్తకాలు నిత్యం అందుబాటులో ఉంచుతున్నారు. కరోనా సమయంలో గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు మృతి చెందగా అతడి పిల్లల పేరిట రూ.2 లక్షలు డిపాజిట్ చేసి బాండ్ అందజేసి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన అక్షిత కరోనా సమయంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.1.60 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ అందజేసి ఆదుకున్నారు. గ్రామానికి రూ.7.50 లక్షలతో ఫ్రీజర్ బాక్స్, స్వర్గారోహణ వాహనాన్ని కొనుగోలు చేసి రూ.500కే గ్రామస్తులకు సేవలను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఏటా రూ.5116 నగదు ప్రోత్సాహకం అందజేస్తున్నారు. అనేక పనులు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



విద్యార్థినికి నగదు అందజేస్తున్న బాధ్యులు (ఫైల్)



పెయింటింగ్ వేసిన పాఠశాల భవనం (ఫైల్)

సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యం



ఊరు కన్నతల్లి లాంటిది. ఊరిలో ఎలాంటి సమస్యలు లేకుండా చేయడమే వీడీఎస్ లక్ష్యం. గ్రామంలో ఏదైనా అభివృద్ధి పని చేపట్టడానికి మెసేజ్ చేసిన వెంటనే గ్రామస్తులు విరాళాలు అందించి సహకరిస్తున్నారు. మొదట విద్యా అభివృద్ధి కోసం కృషి చేయాలనే సంకల్పంతో సొసైటీ ఏర్పాటు చేసుకున్నాం. అనంతరం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో అభివృద్ధిలో భాగస్వాములమవుతున్నాం.

–తోట రవి, వీడీఎస్ అధ్యక్షుడు

విరాళాలతో అభివృద్ధి పనులు



గ్రామంలో అనేక సమస్యలు నెలకొన్నాయి. యువత బాధపడిన సందర్భాలు అనేకం. రాజకీయ నాయకులు అవకాశం ఉన్న మేరకు పనులు చేయడం పరిపాటి. మిగతా పనులు చేపట్టడం ఎలా? అన్న భావన ఉండేది. యువత, గ్రామస్తులు కలిసి వీడీఎస్ ఏర్పాటు అయ్యాక విరాళాలతో సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాం. సొసైటీలో భాగస్వాములమైనందుకు గర్వంగా ఉంది.

–చెంచాల కృష్ణ, గౌరవ అధ్యక్షుడు

మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు



నిరసన తెలుపుతున్న నాయకులు, ప్రజలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముగ్దుంపుర, రాజపల్లి, మహేశ్వరం, ముత్తోజిపేట, రాజుపేట, మాదన్నపేట, నాగురపల్లి, రాములునాయక్‌తండా, పర్శనాయక్‌తండా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని బీజేపీ జిల్లా నాయకుడు మండ కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని నర్సంపేట–నెక్కొండ ప్రధాన రహదారిపై ఆదివారం నాయకులు, ప్రజలు శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడారు. తొమ్మిది గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసే దిశగా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని చెప్పారు. గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్న క్రమంలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. విలీనం ప్రతిపాదనను మానుకోని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకుని విలీనం జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, నాయకులు పెండ్యాల ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, బీజేపీ నాయకులు పోతురాజు కార్తీక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి



కార్యక్రమంలో నినాదాలు చేస్తున్న ఉద్యమకారులు, జ్యోతిరెడ్డి

వర్ధన్నపేట : తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి కోరారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమించి ఆర్థికంగా, శారీరకంగా, సామాజికంగా నష్టపోయారని తెలిపారు. స్వరాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమకారులను ఆదుకునేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉండగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలన్నిటినీ సత్వరమే అమలు చేయాలని సూచించారు. ఉద్యమకారుల కోసం ఉద్యమబంధు ప్రకటించాలని, రూ.25 వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని, తదితర హామీలు అమలు చేయాలని కోరారు. తొలుత ఉద్యమకారుల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కొరకు ఫోరం పాటుపడుతుందని తెలిపారు. సమావేశంలో ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీ కాంత్, నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేశ్, కొడగాని రాజీరు, అల్లి యాదగిరి, వేణు, అన్వర్, శ్రీనివాస్, సారంగపాణి, ప్రవీణ్, లక్ష్మణ్, శ్రీధర్, వెంకటరమణ, కేదారి, భిక్షపతి, రాజు, చెన్నయ్య, రాజశేఖర్, మధుసూదన్, సాగర్, సంతోశ్, యాకాంబ్రం, ఎల్లస్వామి, బాలరాజు, సాయన్న, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



శ్యాంసుందర్

రాయపర్తి : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నందగిరి రంజిత్‌కుమార్, వంటలక్క, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబారి సమ్మారావుతో కలిసి మండల కేంద్రంలో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు నందగిరి రంజిత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఎనగందుల శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా హపావత్ పంతులునాయక్, గుంషావళి, ప్రధాన కార్యదర్శిగా నాగండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శులుగా ఊడ్గుల వెంకన్న, తేజావత్ సంతోశ్ నాయక్, కోశాధికారిగా చిలుముల్ల యాకయ్య, సలహాదార్లుగా అబ్బోజు రామ్మోహనాచారి, నయీమ్, ప్రచార కార్యదర్శిగా మంద యాకూబ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కునుసోత్ నంద్యానాయక్, బోయిని కొమురయ్య, బోడపట్ల నారాయణ, గోలి చంద్రారెడ్డి, వలబోజు హరిప్రసాద్, బాలె యాదగిరి, పోలినేని శ్యామ్‌రావు, తేజావత్ లక్ష్మణ్‌నాయక్, తాళ్లపెల్లి స్వామి, పాశం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికైనట్లు వివరించారు.

పేదలకు సమాన అవకాశాలు కల్పించాలి



మహేశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట : విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లో పేదలకు సమాన అవకాశాలు కల్పించాలని ఆర్‌పీఐ (బొజ్జాతారకం) రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య, అంకేశ్వరపు రమేశ్ కోరారు. ఈ మేరకు వారు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో రాజకీయాలకు అతీతంగా పేదలకు లబ్ధి చేకూర్చాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పని చేయడానికి పార్టీ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మాణం చేసిందన్నారు. తొలుత మహేశ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌పీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల పైడి, ప్రధాన కార్యదర్శి గుడిగంటి రమేశ్, ఉపాధ్యక్షుడు ఎడ్ల రవి, పీసరి రజిత, రుద్రారపు హేమలత, కార్యదర్శులు హసీనాబేగం, బాణాల మరియ, తరాల సమ్మక్క, షాహిదా బేగం, మంచాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వరకు ఆదివారం సీసీ రోడ్డు నిర్మించారు. ఈ సందర్భంగా అర్చకుడు శివకృష్ణచార్యులు మాట్లాడారు. కేపీఆర్ కన్‌స్ట్రక్షన్ యజమాని కందుల ప్రభాకర్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు మెయిన్ రోడ్డు నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డు పోయించారని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కళ్లెపు రాజశేఖర్ గౌడ్, నాయకులు మండల అనిల్, మల్లేశం, నర్సింహరాములు, వెల్దె సారంగం, ఆవుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణం అభినందనీయం



ప్రత్యేక పూజ చేస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి

నల్లబెల్లి : మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు హనుమాన్ ఆలయ నిర్మాణానికి సంకల్పించడం అభినందనీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆలయ నిర్మాణం కోసం ఆయన ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. తొలుత హనుమాన్ విగ్రహానికి భక్తులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటుకల కోసం రూ.14,600, సిమెంట్ కోసం రూ.4 వేలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల్లో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' విడుదల చేయాలి

సాక్షి నెట్‌వర్క్ : అర్హులైన రైతులకు వానాకాలంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిరసనలు తెలిపారు. రాస్తారోకో, ధర్నా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన ప్రకటనను ఖండించారు.



వర్ధన్నపేట : రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



దుగ్గొండి : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



ఖానాపురంలో..

పాలిటెక్నిక్, ఐటీఐ ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

వర్ధన్నపేట : పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణం నియోజకవర్గ కేంద్రంగా ప్రాముఖ్యత సంతరించుకున్న క్రమంలో పాలిటెక్నిక్, ఐటీఐ లాంటివి ఏర్పాటు చేసి విద్యార్థులకు స్థానికంగానే విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉందన్నారు. స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. విద్యాపరంగా నియోజకవర్గ కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు చొరవ చూపాలని ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు కంజర్ల సమ్మయ్య, మునిగాల అరుణ్, చిన్నపల్లి బాబు, చల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తాం

కొత్తగూడ: కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. కొమురం భీమ్ వర్ధంతి వారోత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదివాసీ సంఘాల నాయకులు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడారు. కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీలు ఐక్యపోరాటాలు నిర్మించాలని సూచించారు. కొమురం భీమ్ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

రాయపర్తి : మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25న తలపెట్టిన మహాపాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బొల్లం రాంకుమార్ కోరారు. పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మాల కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ తీవ్ర వెనుకబాటుతనానికి గురవుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఉద్యమాలే శరణ్యమని స్పష్టం చేశారు. అక్టోబర్‌లో మొదటి విడతగా మాలల పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను తిప్పికొట్టాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షుడు ఉసిల్ల ఉదయ్‌కుమార్, మండల అధ్యక్షుడు సింహాద్రి, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కముటం వీరస్వామి, నాయకులు ఉబ్బని మధు, ఉబ్బని నవీన్, ఉబ్బని వెంకటేశం, ఉబ్బని ఉప్పలయ్య, బల్లెం యాదగిరి, చీపురు సారయ్య, పంజా సురేశ్, బండ ఉప్పలయ్య, ఉబ్బని రాజు, ఉబ్బని యాకయ్య, కొరిపెల్లి యాకయ్య, బల్లెం మనోజ్, ఉబ్బని రాజేశ్, ఉబ్బని రాజు, ఉబ్బని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ఉద్యమాలు నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

నర్సంపేట: సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా విప్లవ స్కాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె.గోవర్ధన్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి బాలన్న పిలుపునిచ్చారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘం అధ్యక్షుడు పి.వేణు అధ్యక్షతన నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. తొలుత పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు కళాకారులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్, నాగన్న, బాలన్న మాట్లాడారు. భారతదేశంలో భూస్వామ్య సంస్కృతి పెచ్చరిల్లుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా సాంస్కృతిక ఉద్యమాలు నిర్మించడమే మన ముందున్న కర్తవ్యం అన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ జగదీశ్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, ప్రముఖ కవి, రచయిత యోచన, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనురాధ, పలు సంఘాల నాయకులు తారాచంద్, శ్రీశైలం, మహ్మద్ అలీ, బండి కోటేశ్వర్‌రావు, కల్లెపల్లి ప్రణయ్, సాంబరాతి మల్లేషం, పూలక్క, గుర్రం అజయ్ మాట్లాడారు. గంగుల దయాకర్, రాచర్ల బాలరాజు, గట్టి కృష్ణ, తిరుపతి, పాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

ఖిలా వరంగల్: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. వరంగల్‌లోని రంగశాయిపేట ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పర్వతగిరి మండల సర్వసభ్య సమావేశానికి భోగేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు బకాయి ఉన్న ఐదు డీఏలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023, జులై నుంచి అమలు చేయాల్సి ఉన్న పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. అనంతరం ఫెడరేషన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, అశోక్, మల్లికార్జున్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, రమేష్, భదావత్ రాజు, కమలాకర్, సురేష్‌బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.